ప్రజాజ్యోతి
ఖమ్మం
ఆదివారం 3-3-2024 పేజీలు : 6

నేడే పల్స్ పోలియో

మండల వైద్యులు డాక్టర్ బి. సురేష్

కారేపల్లి,ఫిబ్రవరి 2, ప్రజా జ్యోతి :

నేడుఆదివారం నుండి మూడు రోజులు పాటు నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ సురేష్ శనివారం విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. నేటి నుండి ప్రారంభమయ్యే ఈ పల్స్ పోలియో కార్యక్రమానికి వైద్య సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు ఆయన తెలిపారు.ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు మార్చి మూడున,నాలుగు ఐదు తేదీలలో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.దీంతోపాటు వృత్తిరీత్యా వలస వచ్చిన కుటుంబాల పిల్లలకు సైతం పోలియో డ్రాప్స్ అందింజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

వచ్చే సోమవారం ప్రజావాణి రద్దు

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం ప్రతినిధి మార్చి 2 ప్రజా జ్యోతి
ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టుచున్నందున, రెవిన్యూ అధికారులు ఈ కార్యక్రమంలో నిమగ్నమవుటచే వచ్చే సోమవారం అనగా మార్చి 4న సత్తుపల్లి పట్టణంలో చేపట్టనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఖమ్మం కలెక్టరేట్ లోనూ ఉండదని, ప్రజలు గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు

రూ 4.36 లక్షల విలువ చేసే పేలుడు పదార్థాలు సిజ్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

2

ఖమ్మం మిర్చి మార్కెట్‌కి

మహార్దశ

ఖమ్మం ప్రతినిధి మార్చి 2 ప్రజా జ్యోతి

శనివారం సచివాలయం, హైదరాబాద్ లో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఖమ్మం మిర్చి మార్కెట్ యార్డ్ పునఃనిర్మించుటకు (మోడ్రనైజెషన్) కొరకు మార్కెటింగ్ శాఖ సంచాలకులు జి. లక్ష్మీబాయి, ఇతర అధికారులతో చర్చించడం జరిగినది. ఇట్టి విషయంలో ఖమ్మం మార్కెట్ యార్డ్ కి ప్రస్తుతం వస్తున్న మిర్చి బస్తాల రాబడి, కల్పించబడిన సదుపాయాలు, భవిష్యత్తులో రోజు వారీ గరిష్టం వచ్చే మిర్చి బస్తాల అంచనా, కల్పించాల్సిన సదుపాయాలు, ఆధునీకరణ గురించి అడిగి తెలుసుకున్నారు. మార్కెటింగ్ సంచాలకులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పై విషయాలను తెలియజేస్తూ అంచనా వ్యయ%శీ% గురించి కూల%శీ%కుశంగా వివరించడం జరిగినది. ప్రస్తుతము ప్రతి రోజు దాదాపుగా 70 నుంచి 80 వేల బస్తాల మిర్చి రాబడి మార్కెట్ యార్డ్ కి అమ్మకానికి వస్తుంది. జాతీయంగా, అంతర్జాతీయంగా వివిధ రకాలుగా మిర్చి వాడకం పెరగనున్నడం చేత భవిష్యత్తు కాలంలో మిర్చి పంట విస్తీర్ణం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. దాదాపు 2 లక్షల బస్తాలు వరకు కూడా కొనుగోలు అమ్మకాలు సజావుగా ఎటువంటి ఆటంకం లేకుండ వసతులు కల్పించే విధంగా మార్కెట్ ని ఆధునీకరించాలని తెలియజేయడం జరిగింది. అన్నీ విషయాలు చర్చించిన పిదప ప్రస్తుతం ఉన్న మార్కెట్ యార్డ్ ని పూర్తి స్థాయిలో ఆధునిక హంగులతో రైతులు, వ్యాపారస్తులు, ఎగుమతిదారులు, ఇతర మార్కెట్ వినియోగదారుల అవసరాలు తీర్చే విధంగా 16.80 ఎకరాల విస్తీర్ణంతో పునః నిర్మించడానికి నిర్ణయించడం జరిగినది. ఇట్టి పునః నిర్మాణానికి దాదాపు రూపాయలు 102.00 కోట్లు ఖర్చు కాగలదని ఇంజనీరింగ్ విభాగం ప్రాథమికంగా అంచనా వేయడం జరిగింది. ఇట్టి పనిని ప్రస్తుత మిర్చి మార్కెటింగ్ సీజన్ ముగిసేలోపే అనగా మే మొదటి వారంలోగా డిజైన్ లు తయారుచేసి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పని మొదలు పెట్టాల్సిందిగా మంత్రి, అధికారులను ఆదేశించారు. మార్కెట్ కమిటీ ఆర్థిక స్థితిగతులను పరిగణలోనికి తీసుకొని పునఃనిర్మాణ పనులు అన్నీ ఒకేసారి కాకుండా దశల వారీగా పనులు పూర్తి చేయుటకు కాలపరిధితో కూడిన రోడ్ మ్యాప్ వేసుకోవాల్సిందిగా మంత్రి సూచించారు.

భార్యను కాపురానికి పంపలేదని అత్తమామలపై అల్లుడు దాడి

గాయాలతో పోలీస్ స్టేషన్ ఆశ్రయించిన బాధితులు

తిరుమలాయపాలెం, మార్చి 2, ప్రజా జ్యోతి :
భార్యను కాపురానికి పంపలేదని అత్తమామలపై అల్లుడు కర్రలతో మద్యం మత్తులో విచక్షణ రహితంగా దాడి చేసిన సంఘటన మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో చోటుచేసుకుంది బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం రూరల్ మండలం ఆరెంపల గ్రామానికి చెందిన కొప్పుల ఆనంద్ రాజేశ్వరి

దంపతులకు ముగ్గురు సంతానం కాగా ఆ ముగ్గురిలో పెద్ద కూతురైన దివ్య ను తిరుమలాయపాలెం మండలం హుస్నాబాద్ గ్రామానికి చెందిన పల్లి అశోక్ కి రెండు సంవత్సరాల క్రితం పెద్ద మనుషులు అంగీకారంతో వివాహం నిర్వహించారు కొంతకాలం అశోక్ దివ్య దంపతులు అన్యోన్యంగా జీవనం కొనసాగించారు, వారికి ఒక కుమార్తె కలదు ఈ క్రమంలో అశోక్ కార్ డ్రైవింగ్ చేసుకుంటూ మధ్యానికి బానిసై తరుచు భార్యతో గొడవ పడుతూ, కొడుతూ అశోక్ తల్లి, అన్న, ఆడబిడ్డ మాటలు విని అధిక కట్నం కావాలని వేధిస్తూ దివ్య తల్లి రాజేశ్వరి పేరు మీద ఉన్న భూమిని అశోక్ ఇవ్వాలని ఒత్తిడి చేస్తూ అత్తింటి వారు గొడవలు పెడుతున్నారు. ఈ క్రమంలో అశోకు తోడబుట్టిన వారి మాటలు విని శనివారం హుస్నాబాద్ లో రాజేశ్వరి ఆనంద్ పై అశోకు కుటుంబ సభ్యులంతా విచక్షణ రహితంగా కర్రలతో దాడి చేయగా తీవ్ర గాయాలు కాగా ప్రాణాపాయ స్థితిలో భయంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దాడి చేసిన అశోక్ కుటుంబం పై కఠిన చర్యలు తీసుకోవాలని విచారణ చేపట్టి వారిపై వరకట్నం కేసు నమోదు చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.

జమలాపురంలో వైభవంగా శ్రీ రాజశ్యామల యాగం

మహా పూర్ణాహుతిలో పాల్గొన్న మల్లు నందిని

ఎర్రుపాలెం, మార్చ్ 2, ప్రజాజ్యోతి: మండలంలోని జమలాపురంలో గ్రామ శివారులో వేజండ్ల వ్యవసాయక్షేత్రంలో వేజండ్ల సాయికుమార్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జరుగుతున్న శ్రీ రాజశ్యామల యాగానికి చివరి రోజు మహపూర్ణాహుతి కార్యక్రమానికి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బ్రహ్మశ్రీ దాములూరి సతీష్ శర్మ నిర్వహించిన గణపతి హెూమం, లక్ష్మీ గణపతి హెూమము, మండపారాధన, పరివార దేవతా పూజలు, రాజశ్యామల హెూమము నిర్వహించారు. యాగానికి వచ్చిన మల్లు నందినికి వేద మంత్రాలతో మంగళ వాయిద్యములతో పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తదనంతరం రక్షదారణ, యాగశాల ప్రదక్షణ, సూర్య నమస్కారాలు నిర్వహించి, ఋత్వికులు చండీ పారాయణము చేశారు. అనంతరం మల్లు నందినికి వేద ఆశీర్వచనం చేశారు. పూర్వకాలంలో సకల సకలజనుల కోర్కెలు తీర్చుకునేందుకు, వర్షాలు సకాలంలో కురిసి, పాడిపంటలు సమృద్ధిగా పండేదుకు, ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించేందుకు యాగాలు, హెూమాలు నిర్వహించేవారని మల్లు నందిని అన్నారు. పుణ్యక్షేత్రమైన జమలాపురంలో ఇలాంటి హెూమాన్ని నిర్వహించి అందరికి హెూమంలో పాల్గొనే అవకాశం కల్పించిన వేజండ్ల సాయికుమార్ కోరిక నెరవేరాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. శ్రీ రాజ శ్యామల యాగం చివర రోజైన శనివారం అవటం చేత జమలాపురం పుణ్యక్షేష్ర్టానికి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు ఈ మహా యాగంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, మహా అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సౌజన్య, ఎంపీపీ శిరీష, డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వర రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నాయకులు బండారు నర్సింహారావు, తదితర నాయకులు, చుట్టుపక్కల గ్రామాల భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కెవిఆర్ ఆసుపత్రి నందు అరుదైన ఆపరేషన్లు

లాపరోస్కపీ పద్ధతి ద్వారా ఒకేసారి రెండు ఆపరేషన్లు నిర్వహించిన వైద్యులు డాక్టర్ కోటా రాంబాబు

మధిర మార్చి 2 ప్రజా జ్యోతి
పట్టణంలోని ప్రముఖ కె.వి.ఆర్ హాస్పిటల్ నందు లాపరోస్కోపి పద్ధతి ద్వారా ఒకేసారి రెండు ఆపరేషన్ లు విజయవంతంగా నిర్వహించినట్లు వైద్యులు డా.కోట రాంబాబు తెలిపారు. లాపరోస్కోపి అనగా శరీరం మీద కోత లేకుండా ఒక కుట్టు పడే అంత చిన్న రంధ్రాల ద్వారా ఆపరేషన్ చేయడం అని, పెద్ద పట్టణాలకే పరిమితమైన ఈ విధానం మధిర లో కూడా చాలా కాలం నుండి చేస్తున్నాము అని తెలిపారు. ఈ నూతన విధానం ద్వారా ఒక ఆపరేషన్ చేయడం మాత్రమే జరుగుతుంది కానీ శనివారం ఈ హాస్పిటల్ లో రెండు పెద్ద ఆపరేషన్లు ఒకేసారి నిర్వహించి వివిధ రకాల (గాల్ బ్లాడర్ లో రాళ్లు మరియు గర్భ సంచి కి గడ్డలు) జబ్బులతో ఇబ్బంది పడుతున్న స్త్రీ కి ఉపశమనం కలిగించడం జరిగింది అని ఆయన తెలిపారు. ఈ ఆపరేషన్ కోత ద్వారా చాతి భాగం నుంచి పొట్ట క్రింద భాగం వరకు పెద్దగా కట్ చేయవలసి వచ్చేది అలాంటిది కేవలం చిన్న చిన్న రంధ్రాల ద్వారా ఆపరేషన్ చేయడం వలన పైకి అసలు ఆపరేషన్ జరిగిందా లేదా అనేది కూడా కనిపించదు అని తెలిపారు. దాదాపు మూడు గంటలు సమయంలో ఈ ఆపరేషన్ నిర్వహించి విజయవంతంగా గాల్ బ్లాడర్ లో ఉన్న రాళ్ళను మరియు గడ్డలు వున్న గర్భ సంచిని తొలగించడం జరిగింది అని తెలిపారు. ఈ సదావకాశాన్ని మధిర పరిసర ప్రజానీకం వుపయోగించుకోవాలని కోరారు.ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించి రోగి ప్రాణాలను కాపాడిన వైద్యులు డా కోట రాంబాబు ను మరియ హాస్పిటల్ వైద్య బృందాన్ని రోగి బంధువులు పలువురు పట్టణ ప్రముఖులు ప్రజలు అభినందించారు.

ధంసలాపురం శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం

పాలకమండలి చైర్మన్‌గా మేడ నరేందర్ రెడ్డి

ఖమ్మం అర్బన్ మార్చి 2 ప్రజా జ్యోతి
ఖమ్మం నగరం 16 వ డివిజన్ ధంసలాపురం లోని మున్నేటి ఒడ్డున దాదాపు 450 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ బాలా త్రిపుర సుందరీదేవి సమేత శంభులిగేశ్వర స్వామి వారి దేవస్థానం పాలక మండలి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్నీ శనివారం ఆలయ ప్రాగణంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల తనయుడు , ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా రేసులో ఉన్న తుమ్మల యుగంధర్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.దేవాదాయ శాఖ అధికారిణి సమతా నూతన పాలక వర్గం చేత శివుని సన్నిధిలో ప్రమాణ స్వీకారం చేయించారు.పాలకమండలి చైర్మన్ గా మేడ నరేందర్ రెడ్డి,డైరెక్టర్లు గా మందడపు లక్ష్మణ్ రెడ్డి, సుసర్ల శంభు ప్రసాద్ , పొట్ట వెంకటేశ్వర్లు, గెంటేల స్వరూప రాణి, ఎస్ నాగేంద్రబాబు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న అతిధులు మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేరు నిలబెట్టేలా అందరి సహకారంతో దెవస్థానాన్నీ అభివృద్ధి చేయాలనీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో 24 వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి,కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన నర్సింహారావు,సాధు రమేష్ రెడ్డి, తుపాకుల ఏడుకొండలు, మందడపు బ్రహ్మారెడ్డి, మందడపు వెంకట్రామి రెడ్డి, కణతాల నర్సింహారావు,సత్యాల వెంకటేశ్వర్లు,ఆకుల అప్పారావు,లక్ష్మినారాయణ గౌడ్ ,అమర్లపూడి ప్రకాశ్ ,వెంకటేశ్వరరెడ్డి,సత్యనారాయణ రెడ్డి ,బాల కోటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్కూటీ చోరీ

కల్లూరు మార్చి 02(ప్రజా జ్యోతి): మెయిన్ రోడ్లో నివాసముంటున్న నీలం సాయి రేవంత్ తండ్రి ప్రసాద రావు తన యొక్క స్కూటీ (%ఊా 04 ఖీఎ% 1529)ని 30-01-2024.తారీకున తన ఇంటి ఆవరణలో పెట్టి మరుసటి రోజు ఉదయం5:30 గంటలకు చూడగా గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు గమనించిన బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.స్కూటీ విలువ సుమారు 50 వేలు ఉంటుందని అతను తెలియజేశారు. ఫిర్యాదుదారునీ సమాచారం మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని ఎస్సై షాకీర్ తెలియజేశారు.

టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు

రూ 4.36 లక్షల విలువ చేసే పేలుడు పదార్థాలు సిజ్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

ముదిగొండ మార్చి 02(ప్రజా జ్యోతి)
మండలపరిధిలో పండ్రేగుపల్లి బివిఆర్ స్టోన్ క్రషర్ వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన,రూ లక్షల విలువ చేసే పేలుడు పదార్థాల స్థావరంపై టాస్క్ ఫోర్స్ ఎసిపి శివరామయ్య ఆదేశాలతో అధికారులు శనివారం రాత్రి దాడులు చేసి రూ 4.36 లక్షల విలువ చేసే పేలుడు పదార్థాలను సిజ్ చేసి స్వాధీనం చేసుకొని ముదిగొండ పోలీసులకు అప్పజెప్పారు.అనుమతి లేకుండా క్వారీలో అక్రమ పేలుళ్లు జరిపేందుకు పేలుళ్ల పదార్థాలు నిల్వ ఉంచిన బివిఆర్ స్టోన్ క్రషర్ యజమానిపై పోలీసులు చట్టపరంగా చర్యలు తీసుకోనున్నారు.టాస్కోర్స్ సిఐ తిరుపతి,ముదిగొండ ఎస్సై గజ్జెల నరేష్ తోపాటు,టాస్క్ ఫోర్స్ పోలీస్ సిబ్బంది దాడుల్లో పాల్గొన్నారు.

కోరుట్లలో గుండెపోటుతో ఏఎస్సై మృతి

జగిత్యాల,మార్చి2: జగిత్యాల జిల్లాలో విషాదం నెలకొంది. కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న లోకిని రాజేందర్ (53) గుండెపోటుతో మరణించాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం సాయంత్రం విధులు పూర్తి చేసుకుని రాజేందర్ ఇంటికి వెళ్లాడు. రాత్రి 11 గంటల సమయంలో ఛాతి నొప్పి రావడంతో స్థానికంగా ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతున్న రాజేందర్.. పరిస్థితి విషమించడంతో శనివారం తెల్లవారుజామున మృతి చెందారు.లోకిని రాజేందర్ కానిస్టేబుల్‌గా పోలీసు వృత్తిలోకి వచ్చారు. నిబద్ధతతో పనిచేసిన ఆయన.. అంచెలంచెలుగా ప్రమోషన్లు అందుకుంటూ ఏఎస్సై స్థాయికి చేరుకున్నారు. రాజేందర్ మృతి పట్ల మెట్‌పల్లి డీఎస్పీ ఉమా మహేశ్వరరావు, ఎస్సై కిరణ్, పోలీస్ సిబ్బంది దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృత దేహానికి నివాళులర్పించారు.

కేసీఆర్‌ను కలిసిన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

హైదరాబాద్,మార్చి2: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తనకు రాజ్యసభ సభ్యునిగా తిరిగి అవకాశం ఇచ్చి ఆదరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. శనివారం నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి కుటుంబ సమేతంగా వెళ్లిన ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్ వారిని ఆశీర్వదించారు.

కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని అనుసరించిన మోకాళ్ల వెంకన్న

మోకాళ్ల వెంకన్న సంస్మరణ సభలో పలువురు వ్యాఖ్యలు

కారేపల్లి,ఫిబ్రవరి 02, ప్రజాజ్యోతి :

కమ్యూనిస్టు సిద్దాంతాన్ని కడవరకు మోసిన నికార్సైన కార్యకర్త మోకాళ్ల వెంకన్న అని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు అన్నారు. సింగరేణి మండలం ఎర్రబోడు గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ సభ్యుడు మోకాళ్ల వెంకన్న(62)ఇటివల మూత్రపిండాల వ్యాధితో మృతి చెందాడు.ఆయన సంస్మరణ కార్యక్రమం శనివారం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన గిరిజన సంఘం, సీపీఎం నాయకులు మోకాళ్ల వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. ఈసందర్బంగా వజ్జా రామారావు మాట్లాడుతూ సీపీఎం సిద్దాంతానికి కట్టుబడిన నికార్సైనా కార్యకర్త అని కొనియాడారు.మాణిక్యారం,ఎర్రబోడు ప్రాంతాల్లో అనేక పోరాటాలలో భార్య మోకాళ్ల కౌసల్యతో కలిసి పని చేసిన మార్గదర్శకుడన్నారు.వెంకన్న సంస్మరణ కార్యక్రమానికి సీపీఎం నాయకులు పండగ కొండయ్య, కుర్సం శ్రీను,బజెడ్ల గోవిందరావు,పూనెం బాబు, కుందనపల్లి పవన్,చరప వీరస్వామి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

ఘనంగా శ్రీపాదరావు జయంతి

ప్రజాజ్యోతి, ఫిబ్రవరి 2 - ఏన్కూర్

ఏన్కూరు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.పీ ఆర్ ఎం వరలక్ష్మి, ఎం.డి.ఓ రమేష్,సూపరింటెండెంట్ తుమ్మలపల్లి కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం మార్చి 2 ప్రజా జ్యోతి

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన కుటుంబ సభ్యులతో కలిసి తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు(కేసీఆర్)ను హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు హైదరాబాద్ నందినగర్ లోని కేసీఆర్ నివాసానికి శనివారం సాయంత్రం కుటుంబ సభ్యులతో ఆయన్ను కలిసి పుష్పగుచ్ఛమిచ్చి,శాలువాతో సత్కరించారు. వారికి నూతన వస్త్రాలతో పాటు తాజా పండ్లతో కూడిన బుట్టను బహుకరించి తనను రాజ్యసభకు తిరిగి పంపించడం (నామినేట్)పట్ల హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఎంపీ వద్దిరాజు-విజయలక్ష్మీలతో పాటు వారి కూతురు-అల్లుడు డాక్టర్ గంగుల గంగాభవాని-సందీప్, తనయుడు వద్దిరాజు నాగరాజు, మనవళ్లు గంగుల సనవ్, గంగుల సౌరవ్ లు కలిసి హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పారు.

అసైన్డ్ భూములకు పట్టాలివ్వండి : సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

ఖమ్మం మార్చి 2 ప్రజా జ్యోతి : ధరణి సంస్కరణలు పేదలకు ఉపయోగపడాలి సి.పి.ఐజిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ఖమ్మం 2 మార్చి దశాబ్దాల తరబడి పేదలు సాగు చేసుకుంటున్న అసైన్డ్, బంజర భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలని సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ధరణి పథకానికి చేపట్టే సంస్కరణలు పేద, మధ్యతరగతి రైతాంగానికి సానుకూలంగా ఉండాలని ధరణి రికార్డులకెక్కని లక్షలాది ఎకరాల భూమికి పట్టాదారు పాస్ పుస్తకాలందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. శనివారం సి.పి.ఐ ప్రజా సంఘాల సంయుక్త సమావేశం తాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన స్థానిక సి.పి.ఐ కార్యాలయం లో జరిగింది. సమావేశంలో పోటు ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్, టీడీపీ పాలనా కాలంలో లక్షలాది మంది పేదలకు అసైన్డ్ భూములను పంపిణి చేశారని వాటిలో చాల వరకు అన్యాక్రాంతమయ్యా అన్నారు. కొందరు పారిశ్రామిక వేత్తలు, సంపన్నవర్గాలు అసైన్డ్ మెంట్ భూములు అక్రమించారని వాటిపై పూర్తిస్థాయి విచారణ జరపాలని సి.పి.ఐ డిమాండ్ చేస్తుందన్నారు. దశాబ్దాల తరబడి సాగు చేసుకుంటున్న పేద రైతులకు గత తెలంగాణ ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకాలివ్వలేదని, భూములు సాగు చేసుకుంటున్నప్పటికీ రైతు బంధుకాని, రైతు బీమా కాని పొందడం లేదని ప్రసాద్ తెలిపారు. ఒక్క ఖమ్మం జిల్లాలోనే అసైన్డ్, బంజర భూములు సాగు చేసుకునే రైతులు వేల సంఖ్యలో ఉన్నారని వారందరికీ లబ్ది జరిగే విధంగా చర్యలు తీసుకుంటూ పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ అయ్యే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. పదేళ్ళ బి.ఆర్.ఎస్. పాలనలో అసంఘటిత వర్గ కార్మికులు సరైన వేతనాలు లేక అరకొర వేతనం కూడా సరైన సమయానికి రాక ఇబ్బందుల పడ్డారని అసంఘటిత రంగకార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని శ్రమకు తగిన వేతనం పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు వేతనాలందక అప్పుల పాలయ్యారని సత్వరం క్రమం తప్పకుండా వేతనాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న భవనిర్మాణ కార్మికులు, హమాలీలు, గుమస్తాలు, ఆటో కార్మికులు తదితరుల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని ఒక ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టాలని ప్రసాద్ కోరారు. కమ్యూనిస్టు పార్టీ ప్రజా సంఘాల బాధ్యులు నిరంతరం సమస్యల పరిష్కారానికి స్థానిక పోరాటాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రసాద్ సూచించారు. ఈ సమావేశంలో సి.పి.ఐ నగర కార్యదర్శి ఎస్.కె.జానిమియా, సి.పి.ఐ జిల్లా కార్యవర్గసభ్యులు శింగు నర్సింహారావు. మేకల శ్రీనివాసరావు, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

సిపిఐ (ఎంఎల్)ఆధ్వర్యంలో ఖమ్మం లో రెడ్ కవాతు

బిజెపి ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు శక్తులను అడ్డుకునేందుకే విప్లవోద్యమం అవసరం :పిసిసి సిపిఐ ఎంఎల్ జాతీయ కార్యదర్శి సుబసుదేవ్

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య

ఖమ్మం మార్చ్ 2 ప్రజాజ్యోతి

సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా యూనిటీ మహాసభల జయప్రదానికై అరుణోదయ కళాకారులు విద్యార్థి యువజన సంఘాల వాలంటీర్స్ ఖమ్మం నగరంలో రెడ్ కవాతు నిర్వహించారు. ఈ రెడ్ కావాలను పిసిసి ఎంఎల్ కార్యదర్శి సుభాషి దేవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విప్లవోద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఈ యూనిటీ మహాసభలు ఉపయోగపడతాయని ఈ మహాసభల నుండి దేశంలో విప్లవద్యమాన్ని ఐక్యం చేయడం కోసం కృషిని కొనసాగిస్తామని. బిజెపి ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు శక్తులను అడ్డుకునేందుకు బలమైన విప్లవోద్యమం అవసరమని ఆయన అన్నారు మహాసభలతో ఖమ్మం గడ్డ ఆతిథ్యం ఇవ్వటం ఎంతో ఆనందమని ఆయన అన్నారు. దేశంలో పెట్టుబడిదారీ సమాజం భారతదేశంలో అభివృద్ధి చెందుతున్నపెట్టుబడిదారీ సమాజంగా మారిందని అభివృద్ధి చెందుతున్న పెట్టుబడిదారీ సమాజంతో కార్మిక వర్గాన్ని ఆర్గనైజ్ చేసి నిర్మాణాత్మక పోరాటం చేసి వర్గ పోరాటాలు నిర్మించాల్సిన కర్తవ్యాన్ని కమ్యూనిస్టులు స్వీకరించాలని ఆయన అన్నారు దేశంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా విప్లకరమైన మార్పులని కమ్యూనిస్టు పార్టీలు తీసుకోవాలని ఆయన సందర్భంగా సూచన చేశారు. ఆదివారం జరగనున్న బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని కోరారు ఈ రెడ్ కవత్ సరిత క్లినిక్ ,బస్ డిపో, మయూరి సెంటర్, వైరా రోడ్, మీదిగా గట్టయ్య సెంటర్ వరకు కొనసాగింది .ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు రాయల చంద్రశేఖర్ పుల్లయ్య అశోక్ శిరోమణి అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ గడ్డం లక్ష్మయ్య అంజి ఝాన్సీ మంగతాయ్ కేఎస్ ప్రదీప్ రామకృష్ణ ఆజాద్ శోభ రాకేష్ ప్రేమ్ సింగ్ భరత్ మంద సురేష్ వెంకటేష్ యోగానందం తదితరులు పాల్గొన్నారు కళాకారులు డప్పు వాయిద్యాలతో మార్మోగించారు గిరిజన నృత్యాలు చేస్తూ కవాతుల పాల్గొన్నారు.

రేపు సత్తుపల్లి, వైరా నియోజకవర్గాల్లో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన

ఖమ్మం అర్బన్ మార్చ్ 2 ప్రజాజ్యోతి

కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సత్తుపల్లి, వైరా నియోజకవర్గాల్లో ఆదివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం పదిగంటలకు వేంసూరు మండలం వెంకటాపురంలో జరిగే అంకమ్మతల్లి దేవాలయ అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. అనంతరం పలు శుభకార్యక్రమాలకు హాజరవుతారని తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి తల్లాడ మండలంలో జరిగే పలు శుభకార్యక్రమాలకు, ప్రయివేటు కార్యక్రమాలకు హాజరవుతారని తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు వైరాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ముచ్చటిస్తారన్నారు. అదేవిధంగా పలు శుభకార్యక్రమాల్లో హాజరవుతారని తెలిపారు. సాయంత్రం ఆరుగంటల నుంచి కల్లూరు మండలంలో జరిగే పలు శుభకార్యక్రమాల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై ప్రసాద్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

చర్లపల్లి లో నేడు పలు దేవతా విగ్రహాలు,నాభిశల ప్రతిష్ట

కారేపల్లి, మార్చి 2, ప్రజా జ్యోతి: సింగరేణి మండలం చర్లపల్లి లో నూతనంగా నిర్మించ బడిన శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవస్థానము నందు ఆదివారం శ్రీ మహాగణపతి, శ్రీ నాభిశిల, బొడ్రాయి, ముత్యాలమ్మ, పోతురాజు దేవతా విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహింపబడుతుందని శ్రీ దాసాంజనేయ ఆలయ అభివృద్ధి కమిటీ, చర్లపల్లి గ్రామస్తులు తెలిపారు. శనివారం చర్లపల్లి లో వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రతిష్టలకు సంబంధించి శుక్రవారం మంగళ వాయిద్యాలతో మంగళ తోరణాలు కట్టడంతో పాటు గోపూజ, స్వామి వార్ల విగ్రహాలను గ్రామంలో ఊరేగించడం వంటి వంటి పలు పూజలు నిర్వహించామని తెలిపారు. అదేవిధంగా రెండవ రోజు శనివారం ప్రాతఃకాల అర్చన, వేద పారాయణ, మూలమంత్ర అనుస్థానములు, నీ రాజన మంత్రపుష్పములు చతుర్వేద పారాయణ, తీర్థ ప్రసాదాల వితరణ కావించడం జరిగిందన్నారు. ఇక చివరి రోజైన ఆదివారం ఉదయం యంత్రమూర్తి స్థాపన (స్వామివారి ప్రతిష్ట), ప్రత్యేక పూజలు అనంతరం మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం తరువాత గ్రామంలో అమ్మవారికి బోనాలు సమర్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలన్నీ బ్రహ్మశ్రీ తాటికొండాల ఆదిత్య అనంతరామ శర్మ ఆధ్వర్యంలో పలువురు బ్రాహ్మణోత్తములచే నిర్వహింపబడుతుందని, భక్తులంతా కార్యక్రమంలో పాల్గొని, వస్తు ,ధన, ధాన్య రూపేణా సహాయ సహకారాలు అందించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

డిసిఓ కార్యాలయానికి చేరిన సొసైటీ పంచాయతీ ?

న్యాయం చేయండంటూ వేడుకుంటున్న సొసైటీ సిబ్బంది

అన్యాయం చేసి ఆడుకుంటున్నారంటూ... ఆవేదన

విశాల సహకార పరపతి సంఘం

కల్లూరు మార్చి 02(ప్రజా జ్యోతి) : సొసైటీలో అక్రమాలు జరుగుతున్నాయని,అక్రమ పద్ధతిలో సొసైటీ చైర్మన్, సీఈఓ నియామకాలు జరిగాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న కల్లూరు సొసైటీలో మరో కుంభకోణం వెలుగు చూసింది.తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేస్తారని ఆశతో సరైన జీతభత్యాలు లేకపోయిన పని చేశామని,కష్టపడి పని చేసి కుటుంబ పోషణకు ఉపయోగపడతాయని ఆశపడ్డ ధాన్యం కొనుగోలు కమిషన్లు గత ఐదు ఆరు సంవత్సరాలుగా ఇవ్వడం లేదని తాత్కాలిక ఉద్యోగులుగా పనిచేస్తున్న తోట ప్రవీణ్,నల్లగట్ల రాజేష్ కుమార్ ఖమ్మం సహకార సంఘం జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కల్లూరులో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో కల్లూరు సొసైటీలో జరిగిన అక్రమాలపై నిగ్గు తేల్చాల్సిన నిజాలు చాలా ఉన్నాయని సొసైటీ చైర్మన్ ఎన్నిక,సీఈఓ ఎన్నిక అంతా అక్రమ పద్ధతిలో జరిగిందని సాక్షాత్తు సొసైటీ డైరెక్టర్ కిష్టంశెట్టి నరసింహారావు ఫిర్యాదు చేస్తున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారని వాటిపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు.అదే సొసైటీలో పనిచేస్తున్న మమ్మల్ని ప్రణాళిక ప్రకారం ఆ నిజాలు ఎక్కడ బయటపడతాయోనని స్వచ్ఛందంగా తప్పుకునేలా మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేశారని ఆవేదన వ్యక్తపరిచారు.2018 నుండి నల్లగట్ల రాజేష్ కుమార్ అను నేను సొసైటీలో పని చేస్తున్నానని,2019 నుండి కంప్యూటర్ ఆపరేటర్ గా తోట ప్రవీణ్ పని చేస్తున్నానని తెలిపారు.2019 జీవో 44 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులుగా అర్హత కలిగిన మమ్మల్ని సొసైటీ చైర్మన్ బోబొలు లక్ష్మణరావు, సీఈఓ బీరవల్లి శ్రీనివాసరావు తీవ్రమైన అన్యాయం చేశారంటూ జిల్లా సహకార శాఖ అధికారికి పిర్యాదు చేసామని తెలిపారు.సొసైటీని గుప్పెట్లో పెట్టుకొని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మమ్మల్ని అడిగే నాధుడే లేడంటూ ఎవరెన్ని కహానీలు చెప్పిన మమ్మలన్ని ఏమీ చేయలేరంటూ ప్రగల్బాలు పలుకుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు.ఎల్ ఎస్ సి ఎస్ 2018 నుండి 2024 వరకు సొసైటీ సిబ్బంది గా విధులు నిర్వహిస్తున్న 2020లో నూతన పాలకవర్గం ఏర్పడిన తర్వాత ఏడు సీజన్ల ధాన్యం కొనుగోలు కమిషన్లు రావాల్సి ఉండగా నేటి వరకు ఒక రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు.కమిషన్ గురించి పలుమార్లు సంబంధిత చైర్మన్ లక్ష్మణరావు,సీఈవో బీరవల్లి శ్రీనివాసరావును గత ఏడు సీజన్ల ధాన్యం కొనుగోలు కమిషన్ ఇవ్వమని అడుగగా కమిషన్ ఇవ్వకపోగా అడిగితే బెదిరింపులకు పాల్పడ్డారని, కమిషన్ అడిగిన రోజు నుండి మమ్ములను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేశారని,ఆ ఒత్తుడులకు తట్టుకోలేక విధుల నుండి వైదొలిగామని తెలిపారు.సబ్ స్టాప్ గా ఉన్న వ్యక్తికి స్టాప్ అసిస్టెంట్ గా ఉన్న వ్యక్తిని కాదని సీఈఓ గా అధికారం ఇవ్వడం వల్లనే అన్ని నిజాలు తెలిసిన మమ్మల్ని బెదిరిస్తున్నారని ఆరోపించారు.సంఘము నందు పలు అవకతవకలకు పాల్పడుతూ అక్రమాలు చేయుచున్నారని వాటిపై విచారణ చేపట్టాలని కోరుతున్నట్లు తెలిపారు. సొసైటీ డైరెక్టర్ కిష్టంశెట్టి నరసింహారావు ఆర్ సి ఎస్ హైదరాబాద్, డి సి ఓ ఖమ్మం కి పలుమార్లు ఫిర్యాదు చేసారని వాటితోపాటు అన్యాయంపై తగు విచారణ జరిపి మా కష్టానికి మాకు రావాల్సిన ధాన్యం కొనుగోలు కమిషన్ ఇప్పించి,న్యాయం చేయాలని ప్రాదేయపడినట్లు డి సి ఓ కి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నామని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు సొసైటీ పై జరిగిన అక్రమాలపై దృష్టి సారించి నిజాలు నిగ్గు తేల్చి బాధితులకు న్యాయం చేయాలని కల్లూరు మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

గృహజ్యోతి విద్యుత్ బిల్లులు ప్రారంభం

ప్రజాజ్యోతి, మార్చి 2 - ఏన్కూర్.

శనివారం ఏన్కూరు మండల పరిధిలోని భద్రుతండ గ్రామంలో జీరో విద్యుత్ బిల్లుల కార్యక్రమాన్ని ఎం.పీ.పీ ఆరెం వరలక్ష్మి ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా అమలవుతున్న గృహజ్యోతి కార్యక్రమంలో భాగంగా 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడకం ఉన్నవారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా ఈ నెల నుంచి జీరో విద్యుత్ బిల్లుల కార్యక్రమం ప్రారంభమైంది. మండల వ్యాప్తంగా సుమారు 7 వేల మంది వరకు గృహ విద్యుత్ వినియోగదారులు ఉన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడకంతో పాటు, తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకున్న వారికి ప్రస్తుతం జీరో విద్యుత్ బిల్లు రాకపోతే, అట్టివారు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని గృహ జ్యోతి అర్హత పొందవచ్చునని ఏఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఉమాకాంత్ ఎస్ఎల్ఐ గోపాలరావు జేఎల్ఎం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీపాదరావు 83వ జయంతి వేడుకలు

తిరుమలాయపాలెం, మార్చి 2, ప్రజా జ్యోతి :

తిరుమలాయపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర మాజీ శాసనసభ స్పీకర్ దుదిల్ల శ్రీపాద రావు 83వ జయంతి వేడుకలను ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపీ బోడ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ తోలి దశ తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించి... తెలంగాణ రాష్ట్ర సమస్యలను అసెంబ్లీలో గర్జించిన మహనీయుడు శ్రీపాద రావు అని వారి యొక్క సేవలను గుర్తించిన ప్రభుత్వం జయంతిని అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్ , ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్, ఎంపీడీవో శేషాద్రి , మండల ప్రజా పరిషత్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలం లో ఎమ్మెల్యే పర్యటన

పలు శంకుస్థాపనలు చేయనున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్.

కారేపల్లి, మార్చి2, ప్రజాజ్యోతి:

వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ సింగరేణి మండలంలో నేడు ఆదివారం పర్యటించనున్నారని కారేపల్లి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు తెలిపారు. శనివారం అయన కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని చీమలపాడులో ఐదు లక్షలతో సిసి రోడ్లు,రేలకాయలపల్లిలో ఐదు లక్షలు,ఎర్రబోడులో ఐదు లక్షలు,మాణిక్యారంలో ఐదు లక్షలతో నిర్మించే సిసి రోడ్లకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అనంతరం చర్లపల్లి గ్రామంలో దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు.ఈ కార్యక్రమాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో సత్తా చాటిన బాణాపురం విద్యార్థి

ముదిగొండ మార్చి 02(ప్రజా జ్యోతి)

గత నాలుగు రోజులుగా మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లో నిర్వహించిన 67వ ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి యు-14 బాలుర క్రికెట్ పోటీల్లో మండల పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాణాపురంకు చెందిన విద్యార్థి ఎం యశ్వంత్ (ఎనిమిదవ తరగతి) ఖమ్మం జిల్లా జట్టు తరపున పాల్గొని సత్తా చాటారు.ఈక్రికెట్ టోర్నమెంట్లో ఖమ్మం జిల్లా జట్టు స్టేట్ ఛాంపియన్ గా నిలవడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇవి రామిరెడ్డి శనివారం తెలిపారు.తమ పాఠశాలకు చెందిన విద్యార్థి ఎం యశ్వంత్ జిల్లా జట్టు తరుపున రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొని యశ్వంత్ విజేతగా నిలిచారు.పాఠశాలలో చెందిన విద్యార్థి రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపటం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ వెంకటరామిరెడ్డి,పిఈటి వి శ్రీనివాస్, ఉపాధ్యాయల బృందం,గ్రామస్తులు విద్యార్థిని,విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ,భవిష్యత్తులో మరెన్నో మంచి విజయాలు సాధించి పాఠశాల కు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలనిఆకాంక్షిస్తూ వారు యశ్వంత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

సత్వర స్పందనతో తప్పిన ప్రాణహాని

మంత్రి పొంగులేటి ఔదార్యానికి కృతజ్ఞతలు తెలుపుకున్న బాధితుడు

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 2, ప్రజాజ్యోతి : తిరుమలాయపాలెంలో ప్రజాపాలన సభ ముగించుకుని రెండు నెలల క్రితం మంత్రి పొంగులేటి ఖమ్మం వెళ్తున్న సమయంలో ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి వద్ద వరంగల్ - ఖమ్మం ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. గమనించిన మంత్రి హుటాహుటిన తన కాన్వాయ్ ను ఆపి ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తికి ధైర్యం చెప్పారు. అనంతరం 108 ద్వారా ఖమ్మంలోని తన కిమ్స్ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందించేందుకు చొరవ చూపారు. ప్రస్తుతం తీవ్రగాయాల బారి నుంచి కోలుకున్న ఆ వ్యక్తి కుటుంబ సమేతంగా రెండు రోజుల క్రితం ఖమ్మం పర్యటనకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిసి తన పట్ల చూపిన ఔదార్యానికి కృతజ్ఞతలు తెలుపుకున్నాడు. ఆరోగ్యం సరిగ్గా చూసుకోవాలని బాధితుడికి మంత్రి పొంగులేటి సూచించారు. ఎల్లవేళలా ఆపదలో అండగా ఉంటాననే భరోసా కూడా ఇచ్చారు.

దివంగత మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు

ముదిగొండ మార్చి 02(ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు దివంగత మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిపి సామినేని హరిప్రసాద్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ వై.రామారావు, ఎంపిఓ పి.సూర్యనారాయణ, కార్యాలయం పర్యవేక్షకులు పి.శ్రీనివాసరా వు, మాజీ ఎంపిటిసి సభ్యులు బంక మల్లయ్య, వెంకటాపురం,సువర్ణాపురం పంచాయతీ కార్యదర్శులు నాయిని వెంకటేశ్వర్లు,బుర్ర హరీష్ తహశీల్దార్,మండల ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

భాగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రి పంపిణీ

బోనకల్, మార్చి 02, ప్రజా జ్యోతి:

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు ఎన్ఆర్ఐ భాగం రాకేష్ పరీక్షా సామాగ్రిని అందజేశారు. మండల పరిధిలోని మోటమర్రి, కలకోట, బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు శనివారం పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాధాకృష్ణల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణతో చదివి ఏకాగ్రతగా పరీక్షలు రాయాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పదవ తరగతి ఉత్తీర్ణతలో మండల వ్యాప్తంగా అత్యంత ప్రతిభ కనబరిచి ప్రతిమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతిని ప్రకటించారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది భాగం ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగం రాధాకృష్ణ, భాగం పాపారావు,భాగం నాగేశ్వరరావు,రాజేంద్రప్రసాద్, గండమాల రాయప్ప పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం మండల ప్రజల సమస్యలను పరిష్కరించాలి

తహసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన సిపిఎం బృంద నాయకుడు

తిరుమలాయపాలెం, మార్చి 2, ప్రజాజ్యోతి : తిరుమలాయపాలెం మండలంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మార్వో పి.వి రామకృష్ణ కు సిపిఎం మండల నాయకులు వినతి పత్రం అందజేశారు తదనంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు తెల్ల రేషన్ కార్డులు లేకపోవడం వల్ల ప్రభుత్వనికి సంబంధించిన పథకాలు అందక ప్రజలు నష్టపోతున్నారని, భక్త రామదాసు ప్రాజెక్టు ద్వారా లింకు కాలువలు చెరువులకు ఏర్పాటు చేయకపోవడం వల్ల చెరువుల నిండని పరిస్థితి ఉందని, అట్లాగే ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోని ప్రభుత్వ భూములు కాపాడాలని తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ప్రధాన ఆస్పటల్ సిబ్బందిని నియమించి వైద్య సేవలను అందించాలని, మండల కేంద్రంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని, పబ్లిక్ టాయిలెట్ ఏర్పాటు చేయాలని మండల కేంద్రంలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని, ధరణిలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి మెమోరాండం సమర్పించడం జరిగింది ఈ యొక్క సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు ప్రభుత్వ యంత్రాంగం చొరవ చూపాలని సమస్యలు పరిష్కారం కోసం స్థానిక మంత్రి చొరవ చూపాలని లేనిడలో ప్రజలందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేయవలసి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరు నాగేశ్వరావు, వసు పొంగు వీరన్న, నిరసన వెంకటేష్, మద్దినేని శ్రీనివాసరావు, ఉప్పలయ్య, బొడ్డు లక్ష్మీనారాయణ, పీడియాల రామారావు, కె నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంగా హనుమంతరావు జన్మదిన వేడుకలు

జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్న అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క

మధిర మార్చి 2 ప్రజా జ్యోతి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో భట్టి విక్రమార్క క్యాంప్ కార్యాలయంలో మల్లు భట్టివిక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ప్రత్యేకంగా హాజరవగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కేక్ కటింగ్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగా హనుమంతరావు నిండు నూరేళ్లు అష్టైశ్వర్య ఆరోగ్యాలతో వర్ధిల్లాలని అభిలాషించారు ఆయన ఆధ్వర్యంలో మధిర నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని ఆయన మరెన్నో ఉన్నత పదవులు అలంకరించి కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు సేవ చేయాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురంశెట్టి కిషోర్, మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధని కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తుమాటి నవీన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ మరియు వివిధ హోదాల్లోని మధిర పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

అల్లీనగరంలో సిసి రోడ్లు శంకుస్థాపన

మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరు

మధిర మార్చి 2 ప్రజాజ్యోతి మండల పరిధిలోని అల్లినగరం గ్రామంలో సిసి రోడ్ల శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవతో మంజూరైన సిసి రోడ్ల నిర్మాణాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోరంశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకసారి సభ్యులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క మధుర నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని వారు అన్నారు రాబోయే రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అల్లినగరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూర్యదేవర హనుమంతరావు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు నిడమానూరు వంశీకృష్ణ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధారా బాలరాజు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య అల్లినగరం గ్రామ కాంగ్రెస్ ఉప సర్పంచ్ నరసింహరావ్ గ్రామపంచాయతీ సెక్రెటరీ స్వాతి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

అంగవైకల్యం లేని భావి భారత పౌరులను తయారు చేయడమే లక్ష్యం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి సుబ్బారావు

ప్రతిసారి రెండు చుక్కలు
పోలియో పై నిరంతరంగా విజయం
పోలియో దినం
3 మార్చి 2024
ఆదివారం

ఖమ్మం ప్రతినిధి మార్చి 02 ప్రజా జ్యోతి

జిల్లా లో పల్స్ పోలియో ఇమ్యూనైసేషన్ కార్యక్రమం జరుపుటకు తగిన ప్రణాళికలను తయారుచేసి అమలుపరుస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ వి. సుబ్బారావు తెలిపారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గల అన్ని గ్రామాలను కలిపి ప్రణాళిక రూపొందించి తద్వారా జిల్లా ప్రణాళిక ను తయారు చేసి అమలు చేసి (0-5) సంవత్సరాల పిల్లలందరికి పోలియో చుక్కలు అందిస్తామని చెప్పారు. ప్రతి గ్రామంలో బూత్ ఏర్పాటు చేసి పిల్లలు మిస్ కాకుండా 100% పోలియో చుక్కలు వేస్తామని అన్నారుఈ కార్యక్రమం కొరకు జిల్లా లో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ మీటింగ్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల (విద్య, ఐ సీ డి ఎస్ పంచాయతీరాజ్, వెలుగు రెవిన్యూ అన్ని సంక్షేమ శాఖలు, ఐ ఎం ఏ మరియు ఎన్ సీ సీ, లయన్స్, రోటరీ, రెడ్ క్రాస్ శాఖల) సహకారంతో కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని అయన అన్నారు. తేది 3/3/2024 న బూత్ యాక్టివిటీ,4/3/2024మరియు 5/3/2024 న గృహ సందర్శన కార్యక్రమం ద్వారా పిల్లలు అందరికి పోలియో చుక్కలు అందించనున్నట్లు తెలిపారు అలాగే జిల్లాలో (0-5) సంవత్సరాల పిల్లలు 1,30,747 మంది ఉన్నారని, గృహాలు 4,28,544 ఉన్నాయని, వీరి కోసం 950 పోలియో బూత్ లు, మొబైల్ టీమ్స్ 30, ట్రాన్సిస్ట్ పాయింట్స్ 30 ఏర్పాటు చేశామని,వీటిలో తగిన సిబ్బంది ని నియమి%శీ%చామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని పరిశీలించుటకు 95 రూట్ సూపెర్వైసర్స్ ను ఏర్పాటు చేసి బూత్ యాక్టివిటీ మరియు గృహ సందర్శన ద్వారా పిల్లలందరికి వేసే విదంగా తగు సూచనలను ఇచ్చామని చెప్పారు. అలాగే వాక్సిన్ ను,వాక్సిన్ కారియరు, కోల్డ్ బాక్స్,ఐ ఈ సీ మెటీరియల్, మార్కర్ పెన్స్, మరియు టాలీ షీట్స్, రిపోర్టింగ్ ఫార్మెట్స్ మొదలయిన వస్తువులన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపించి, కార్యక్రమాన్ని అమలు చేయటానికి సిద్దంగా ఉన్నామని చెప్పారు. పిల్లలకు పోలియో చుక్కలు అందించటానికి సమాజంలో ప్రతి ఒక్కరు, ముఖ్యంగా తల్లి తండ్రులు, వివిధ రాజకీయ నాయకులు, యూత్ సభ్యులు, మహిళ ప్రతినిధులు మరియు వివిధ ప్రభుత్వ శాఖలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి అంగవైకల్యం లేని భావి భారత్ పౌరులు ను తయారు చేసి ఖమ్మం జిల్లా ను ఆదర్శవంతంగా తీర్చి దిద్దాలని ఆయన కోరారు. ఈరోజు పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా స్థానిక పెవిలియన్ గ్రౌండ్ నుంచి జిల్లా ఆసుపత్రి వరకు భారీ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వి సుబ్బారావు గారు జండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు వివిధ ట్రైనింగ్ స్కూల్ నర్సింగ్ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు అలాగే కళాకారుల బృందం డిపిఆర్ఓ గారి ఆధ్వర్యంలో పాటలు పాడుతూ, నృత్యాలు వేస్తూ పోలియో కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించారు అనంతరం ఆ భారీ ర్యాలీ స్థానిక ప్రభుత్వాసుపత్రి చేరుకున్న వెంటనే అక్కడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని అందరూ 0-5 సం. ల పిల్లల్ని మిస్ కాకుండా అందరికీ పోలియో చుక్కలు వేసే విధంగా కృషి చేయాలని అలాగే కేటాయించిన సిబ్బంది అందరూ విధుల్లో పాల్గొని వారందరూ ప్రతి 0-5 సం. ల పిల్లలందరికీ రెండు చుక్కలు వేసే విధంగా చూడాలని ఖమ్మం జిల్లా ను అంగవైకల్యాం లేని జిల్లాగా మార్చి భావి భారత పౌరులను తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ అధికారి డాక్టర్ ప్రమీల,ఐ.ఎం.ఎ. ప్రెసిడెంట్ డా. నారాయణ రావు, డెమో కాశీనాథ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

నూతన కలెక్టరేట్ భవనంలో ఘనంగా దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు.

ఖమ్మం ప్రతినిధి మార్చి 2 ప్రజా జ్యోతి

మహనీయుల జీవితాల నుంచి మనం అనేక వ్యక్తిత్వ వికాస పాఠాలను నేర్చుకోవచ్చని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలలో పాల్గొన్నారు. దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, దుద్దిళ్ల శ్రీపాదరావు జీవిత ప్రస్థానాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుమూల ప్రాంతమైన ధన్వాడలో పుట్టి శాసనసభ స్పీకర్ స్థాయికి ఎదిగిన మహనీయులు దుద్దిల శ్రీపాదరావు అని, ప్రతి ఒక్కరితో మంచిగా వ్యవహరిస్తూ తన జీవితం కొనసాగించారని అన్నారు. న్యాయవాదిగా వృత్తి కొనసాగిస్తున్న సమయంలో ప్రజల ఆకాంక్షల మేరకు రాజకీయాల్లోకి వచ్చి సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ స్థాయికి ప్రజల ఆశీర్వాదంతో ఎదిగారని, నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న వ్యక్తి శ్రీపాద రావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా కోశాధికారి సత్యనారాయణ, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జీఎం ఇండస్ట్రీస్ అజయ్ కుమార్, ఏడి ఫిషరీస్ ఆంజనేయ స్వామి, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అరుదైన వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

సీఈవో ప్రొఫెసర్ ముత్యాల రామయ్య

ఖమ్మం మార్చి, 2 ప్రజా జ్యోతి. అరుదైన వ్యాధులపై అవగాహన కలిగివుండాలని ఇండియన్ ఆర్గనైజేషన్ ఫర్ రేర్ డీసీజేస్ అధ్యక్షులు, సిఇఓ ప్రొ. ముత్యాల రామయ్య అన్నారు. నేడు (ఆదివారం) స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ (ఐఎంఏ) లో అరుదైన వ్యాధులపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సు ఉ. 9.30 గంటల నుండి మ. 1.30 గంటల వరకు జరుగుతుందని ఆయన అన్నారు. ఇట్టి సదస్సును రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభిస్తారని, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, వైద్యాధికారులు, నిపుణులు ఈ సదస్సులో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సదస్సులో పాల్గొని, నిపుణులతో అరుదైన వ్యాధులపై ఆలోచనలు పంచుకోవడానికి, వనరులు, సహాయక సేవల గురించి తెలుసుకోవడానికి మంచి అవకాశం లభిస్తుందని, ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ప్రొ. ముత్యాల రామయ్య అన్నారు.

మంత్రి పొంగులేటి ఔదార్యానికి కృతజ్ఞతలు తెలుపుకున్న బాధితుడు

ఖమ్మం మార్చి 2 ప్రజా జ్యోతి.

సరిగ్గా రెండు నెలల క్రితం (జనవరి 2న) తిరుమలాయపాలెంలో ప్రజాపాలన సభ ముగించుకుని మంత్రి పొంగులేటి ఖమ్మం వస్తున్న సమయంలో ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి వద్ద వరంగల్ - ఖమ్మం ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. గమనించిన మంత్రి హుటహుటిన తన కాన్వాయ్ ను ఆపి ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తికి ధైర్యం చెప్పారు. అనంతరం 108 ద్వారా ఖమ్మంలోని తన కిమ్స్ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందించేందుకు చొరవ చూపారు. ప్రస్తుతం తీవ్రగాయాల బారి నుంచి కోలుకున్న ఆ వ్యక్తి కుటుంబ సమేతంగా రెండు రోజుల క్రితం ఖమ్మం పర్యటనకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిసి తన పట్ల చూపిన ఔదార్యానికి కృతజ్ఞతలు తెలుపుకున్నాడు. ఆరోగ్యం సరిగ్గా చూసుకోవాలని బాధితుడికి మంత్రి పొంగులేటి సూచించారు. ఎల్లవేళలా ఆపదలో అండగా ఉంటాననే భరోసా కూడా ఇచ్చారు.

పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం ప్రతినిధి మార్చి 2 ప్రజా జ్యోతి

నేటి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో పల్స్ పోలియో కు సంబంధించి పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు ఖచ్చితంగా వేయించాలని అన్నారు. నేడు (మార్చి 3, ఆదివారం) జిల్లా వ్యాప్తంగా పోలియో చుక్కల కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. 4, 5 తేదీల్లో కూడా మాపప్ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 1,30,747 మంది ఐదేళ్లలోపు పిల్లలను గుర్తించినట్లు, వారందరికీ చుక్కలు వేసేందుకు ఏర్పాటు చేశామన్నారు. 950 పోలియో బూత్‌లు, రైల్వే, బస్ స్టేషన్ల వద్ద 30 బూత్‌లు ఏర్పాటు చేశామని అన్నారు. 30 మొబైల్ బృందాలు, 3800 మంది సిబ్బంది, 95 మంది సూపర్‌వైజర్లలతో పల్స్ పోలియోకు ఏర్పాట్లు చేసినట్లు ఆయన అన్నారు. వంద శాతం 0-5 పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు అందేలా పక్కా కార్యాచరణ చేసినట్లు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. సుబ్బారావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డా. ప్రమీల, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, డెమోలు కాశీనాథ్, సాంబశివరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.